బొడ్రాయి ఉత్సవంలో మాజీ మంత్రి పూజలు

హారతి తీసుకుంటున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, ఏప్రిల్26: బోయపల్లిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవంలో బొడ్రాయికి, మైసమ్మ అమ్మవారికి మాజీ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మోతిలాల్, మాజీ కౌన్సిలర్ శరత్‌కుమార్, నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

మూసాపేట, ఏప్రిల్ 26 : అడ్డాకుల మండలంలోని కాటవరంలో శుక్రవారం శివాలయ పునఃనిర్మాణ పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివలింగం, ఆంజనేయస్వామి, వినాయక, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠించారు.

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన పూజలు..

భూత్పూర్, ఏప్రిల్ 26 : మండలంలోని లంబడికుంటతండా ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమణి, మాజీ సర్పంచులు కమల, ఆంజనేయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

అధికారులకు సూచనలుచేస్తున్నఅద నపుకలె క్టర్ మయాంక్ మిట్టల్

అదనపుక లెక్టర్ మయాంక్ మిట్టల్

ఊట్కూర్, ఏప్రిల్ 26: వచ్చే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు బిజ్వారం, పెద్దజట్రం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్ల గురించి అధికారులకు వివరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మమత, ఎంపీడీవో ధనుంజయగౌడ్, ఏవో గణేశ్‌రెడ్డి, పీఆర్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షలు

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 26: ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా కొనసాగాయి. ఎస్సెస్సీలో 634 మంది విద్యార్థులకు గాను 544 మంది విద్యార్థులు హాజరయ్యారు. 90మంది గైర్హాజరయ్యారు. ఇంటర్‌లో 948 మంది విద్యార్థులకు గాను 822 మంది పరీక్షలకు హాజరు కాగా 126 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలన్నీ ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో అబ్దుల్‌గని, టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.

ఎన్టీఆర్ కళాశాలకు డిజిటల్ మార్కెటింగ్ ప్రశంసాపత్రం

ప్రశంసాపత్రాన్నిఅం దజేస్తున్న పీయూ రిజిస్ట్రార్‌మ ధుసూదన్‌రెడ్డి

పాలమూరు, ఏప్రిల్ 26: స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు ఐఐఎం కోల్‌కతా వారు శుక్రవారం ప్రశంసాపత్రం అందించారు. గత సంవత్సరం నవంబర్ 20, 21, 22 తేదీల్లో వాణిజ్య శాస్త్రం విభాగం ఆధ్వర్యం లో, ఐఐఎం కోల్‌కతా మేక్ ఇన్ టర్న్ వారి సమన్వయంతో ఏర్పాటు చేసుకున్న ఒప్పందంలో డిజిటల్ మార్కెటింగ్‌పై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించిన సందర్భంగా, విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా నిర్వహించిన కార్యక్రమానికి అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశంసాపత్రాన్ని పీయూ రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ అందుకున్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఏప్రిల్ 26: వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్‌మెన్ శివకుమార్ చెప్పారు. ప్రమాద తీవ్రతను తగ్గించుకొనే, నివారించే మార్గాలను సూచించారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ దవాఖాన కోవిడ్ బిల్డింగ్ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు ఫైర్ సిబ్బంది ఫైర్ సేఫ్టి మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్‌డ్రిల్ సిలిండర్ వాడడం గురించి, అగ్ని ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Balla Thayappa S/o Balla Thayappa, age 40 years, Occ: Agri., R/o H.No.3-89, Ujjellly village, Maganoor Mandal, Narayanpet Dist. **Applicant / Borrower,** Smt. Balla Laxmamma W/o Balla Thayappa, age 60 years, Occ: Agri., R/o H.No.3-89, Ujjelly Village, Maganoor Mandal, Narayanpet Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనభా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plots No.12 & 13 together admeasuring 403.33 Sq.Yrds., out of Sy.No.249/U, situated at Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** 20 ft. Road, **West:** Plot No.7 & 8, **North:** 20 Ft. wide road, **South:** 20Ft. Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు T. Rakeshwar Rao S/o T. Radha Kishan Rao, age 45 years, Occ: Business, R/o H.No.5-35/1, Buran Gadda, Makthal town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనభా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.52 & 51 admeasuring 278.75 Sq.Yrds., out of Sy.No.548/aA, 548/a/a3, 548/AE, 548/a/a4, 548/a/a5 & 548/Ae, situated at Hanuman Colony, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** 25Ft. wide Road, **West:** Plot No.54 & 53, **North:** Open area,, **South:** Part of plot No.51

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kotla Mahipal S/o Kotla Venkataiah, age 28 years, Occ: Business, R/o H.No.1-57, BC Colony, Pallerla Village, Maddur Mandal, Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనభా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing No. 1-74, assessment No.71, constructed in residential plot admeasuring 293.33 Sq.Yrds., plinth area 862.8 SFt., situated at Pallerla Village, Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Owner's open place & House of Bijjaram Mogulappa, **West:** Road, **North:** Owner's open place, **South:** House of Kotla Srinu.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Koram Lakshmi W/o Shiva Reddy, age 57 years, Occ: Business, R/o H.No.2-91/1, Om nagar Street, Utkoor Mandal, Narayanpet Dist. **Applicant / Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనభా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Plot bearing No.26, constructed in residential plots admeasuring 200 Sq.Yrds., out of Sy.No.691/A Situated at Utkoor Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** 20 Feet Road, **West:** Plot No.18, **North:** 20 Feet Road, **South:** Plot No.25

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ఆర్ఎన్ఆర్ క్వింటా ధర రూ.2,626

జడ్చర్ల, ఏప్రిల్ 26: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం ఆర్ఎన్ఆర్ రకం ధాన్యానికి అత్యధికంగా క్వింటా రూ.2,626 ధర పలికింది. శుక్రవారం మార్కెట్‌కు ధాన్యం, వేరుశనగ, మొక్కజొన్న, ఆముదాలు, అమ్మకానికి వచ్చాయి. 3,131 క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.2,626, కనిష్ఠంగా రూ.2,001, మధ్యస్తంగా రూ.2,289 ధర లభించింది. 48క్వింటాళ్ల హంసరకం ధాన్యం అమ్మకానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.1,968, వేరుశనగ 62క్వింటాళ్ల అమ్మకానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ. 7,116, కనిష్ఠంగా రూ. 5,721, మధ్యస్తంగా రూ.7,116 ధర పలికింది. 12క్వింటాళ్ల ఆముదాలు అమ్మకానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.5,591 ధల పలికింది. అలాగే 602క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.2,290 ధర లభించింది.

మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను భుజాలపై ఎత్తుకొని డ్యాన్స్ చేస్తున్న నాయకులు

కార్నర్ మీటింగ్ అదుర్స్

తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం పాలమూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో మహబూబ్‌నగర్ పట్టణం జనసంద్రంగా మారింది. ఎటు చూసినా గులాబీజెండాలు కనిపించాయి. కేసీఆర్‌ను చూడగానే ఆనందంతో కేరింతలు కొడుతూ, చేతులూపుతూ, సెల్ఫీలు, వీడియోలు తీస్తూ జననేతను గుండెలకత్తుకున్నారు. సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేశారు. సాయంత్రం 7.30 గంటలకు కేసీఆర్ బస్సులో మహబూబ్‌నగర్ చేరుకోగానే దారి పొడవునా పూలుచల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ నుంచి ప్రారంభమై న రోడ్ షోలో కేసీఆర్ ప్రజలకు అభివాదం చేస్తూ నూతనోత్తేజాన్ని నింపారు.

– మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఏప్రిల్ 26:

మహబూబ్‌నగర్‌లో బీఆర్ఎస్ జెండాలతో కార్యకర్తలు

జడ్చర్లలో డప్పు కళాకారుల ప్రదర్శన

జడ్చర్లలో హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

కేసీఆర్‌కు హారతి పడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద

కేసీఆరే మాకు అండ..

కేసీఆర్ సారు దేవుడసోంటోడు. ప్రజలను, రైతులను పచ్చగా కాపాడుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వపాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా ఆగమైంది. సాగు, నీళ్లు లేక మా పంటలు ఎండిపోతున్నాయి. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ మాయమాటలను నమ్మి ప్రజలు ఓటేసినందుకు బాధపడుతున్నారు. నీళ్లు, కరెంట్ సరిగా ఇస్తలేరు. రైతుబంధు, రుణమాఫీ చేస్తారో లేదో తెల్వదు. కేసీఆర్ పాలన బాగుండె.

– నారాయణ, రైతు బిడ్డ , మద్దిగట్ల, భూత్పూర్ మండలం

నిరుద్యోగ భృతి ఇయ్యలే..

నేను డిగ్రీ చదివాను. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పడంతో ఓటేశాను. అధికారంలోకి వచ్చాక మాట తప్పింది. దీంతో కాంగ్రెస్‌పై నమ్మకం పోయింది. మళ్లీ కేసీఆర్ సార్ వస్తేనే బాగుటుందని అనుకుంటున్న. ఈసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది.

– రాజు, బొక్కలోనిపల్లి, మహబూబ్‌నగర్ మండలం

కదిలిన గులాబీ దళం

ధన్వాడ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మక్తల్ టౌన్ ఏప్రిల్ 26: పాలమూరులో కేసీఆర్ రోడ్ షో కార్యక్రమానికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం మక్తల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాలమూరుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్ షోలో పాల్గొనేందుకు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలను తరలిస్తున్నామన్నారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తున్నారని అన్నారు.

మూసాపేట నుంచి..

మూసాపేట, ఏప్రిల్ 26 : పాలమూరులో శుక్రవారం నిర్వహించిన రోడ్ షోకు దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

రోడ్‌షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

దేవరకద్ర, ఏప్రిల్ 26 : జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఉద్యమ నేత కేసీఆర్ బస్సుయాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, రాజు, ఆంజనేయులు ఉన్నారు.

భూత్పూర్ మండలం నుంచి..

భూత్పూర్, ఏప్రిల్ 26 : జిల్లా కేంద్రంలో గులాబీ పార్టీ అధినేత కార్నింగ్ మీటింగ్‌కు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, రామకృష్ణ, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, నర్సింహాగౌడ్, గోప్లాపూర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌకుంట్ల, చిన్నచింతకుంట నుంచి..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 26 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన కేసీఆర్ కార్నర్ మీటింగ్‌కు కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

మక్తల్ టౌన్ : చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశానికి తరలివెళ్తున్న నాయకులు

రాజాపూర్ నుంచి..

రాజాపూర్, ఏప్రిల్ 26: బాలానగర్–రాజాపూర్ మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, రైతులు, మహిళలు భారీగా తరలివెళ్లారు. బాలానగర్, రాజాపూర్, ఈద్గాన్‌పల్లి, మల్లెపల్లి, దొండ్లపల్లి, చిన్నరేవల్లి, పెద్దరేవల్లి, ఉడిత్యాల, తిర్మలాపూర్, రంగారెడ్డిగూడ తదితర గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నారాయణపేట నుంచి..

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లాలో చేపట్టిన బస్సుయాత్రకు నారాయణపేట బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ బస్సుయాత్రకు వెళ్తున్న వాహనశ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మహిమూద్ అన్సారీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రకాంత్, వెంకట్రాములు, దేవరాజ్, లక్ష్మణ్, వీరేశ్, శేఖర్ తరలివెళ్లారు.

నారాయణపేటరూరల్,ఏప్రిల్26: మహబూబ్‌నగర్ పట్టణంలో కేసీఆర్ రోడ్‌షోకు పేట మండలం నుంచి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు. అప్పక్‌పల్లిలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో, కోటకొండలో మండల అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో, సింగారంలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి , శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతు ఆధ్వర్యంలో జాజాపూర్‌లో వెంకటప్ప, అలీశెర్ ఆధ్వర్యంలో, అప్పిరెడ్డిపల్లిలో సుభాన్‌రెడ్డి, విశ్వనాథ్ ఆధ్వర్యంలో, జాజాపూర్‌లో డాక్టర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరు..

ఊట్కూర్, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయమని, తమ గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదని జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన కేసీఆర్ రోడ్ షోలో పాల్గొనేందుకు వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, శివారెడ్డి, ఆనంద్‌రెడ్డి, మోనప్ప, నరేశ్, బల్‌రాం, రవి, కన్న, వాజిద్, ప్రేమ్ సుధాకర్, సచిన్, ఆసీఫ్, జాకీర్ పాల్గొన్నారు.

మరికల్ నుంచి..

మరికల్, ఏప్రిల్ 26: మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం పాలమూరు జిల్లా కేంద్రానికి వస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్రకు మండలం నుంచి భారీగా బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ, చేపట్టిన బస్సుయాత్రకు పెద్దఎత్తున నాయకులు, మహిళలు తరలివెళ్లారు. నాయకులు హన్మిరెడ్డి, తిరుపతయ్య ఆధ్వర్యంలో నాయకులు పాలమూరుకు బయలుదేరారు.

ధన్వాడ నుంచి..

ధన్వాడ, ఏప్రిల్ 26: ధన్వాడ మండలం నుంచి బయలుదేరిన వారిలో గౌని శ్రీనివాసులు, సచిన్, నర్సింహారెడ్డి, మల్లేశ్ గౌడ్, శివారెడ్డి, సురేందర్ రెడ్డి, గొల్ల నర్సిములు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

కేసీఆర్‌కు ఘన స్వాగతం

రాజాపూర్, ఏప్రిల్ 26: పాలమూరులో రోడ్‌షోకు వెళ్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బాలానగర్–రాజాపూర్ మండలాల బీఆర్ఎస్ నాయకులు, రైతులు, మహిళలు, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి ఘనస్వాగతం పలికారు. ఉమ్మడి మండలంలోని నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారిపైకి భారీగా చేరుకొని స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జీసీసీ మాజీ చైర్మన్ వాల్యానాయక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, ఆయా గ్రామాల నాయకులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 'వాగ్దేవి' ప్రభంజనం

విజయకేతనంచూ పుతున్నవిద్యా ర్థులతోకర స్పాండెంట్‌వెం కట్‌రెడ్డి, కళాశాల బృందం

పాలమూరు, ఏప్రిల్ 26 : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు విడుదల చేసిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల్లో అన్వి 99.13 పర్సంటైల్, కీర్తన 95.92పర్సంటైల్ సాధించారు. అలాగే సాయిభరత్, స్వప్న, సునీల్‌కుమార్, రిషిక, శివకుమార్ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి, అడ్వాన్స్‌కు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్‌తో పాటు జేఈఈ జాతీయ స్థాయి పరీక్షల్లో కూడా రాణించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా కష్టపడుతూ జేఈఈ అడ్వాన్స్‌లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులు, జిల్లాకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఐఐటీ నీట్ అకాడమీ ఇన్‌చార్జి పావనిరెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, నాగేందర్, ఎంసెట్ ఇన్‌చార్జి షకీర్, యాకూబ్, గోవిందరాజులు, లక్ష్మణ్, రాజు, మహేశ్‌గౌడ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

బోర్డర్ చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఉంచాలి

నారాయణపేట, ఏప్రిల్ 26: రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బోర్డర్ చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఉంచి, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. జూన్ 8న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

పోలీసులకు అభినందన..

జిల్లాలోని మక్తల్, మాగనూర్, ధన్వాడ, నర్వ మండలాల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పలు కేసులలో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీసు అధికారులు, పీపీలు, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ కార్యాలయంలో అభినందించి రివార్డులు అందజేశారు. కార్యక్రమాలలో డీఎస్పీ లింగయ్య, డీసీఆర్బీ డీఎస్పీ మహేశ్, ఎస్‌బీ సీఐ రాంలాల్, సీఐలు శివశంకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల రిమాండ్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఏప్రిల్ 26 : జిల్లా కేంద్రంలో నిషేధిత గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ అధికారులు పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి తెలిపారు. ఆ వివరాలు ఇలా.. పట్టణంలోని బోయపల్లి రైల్వే గేట్‌లో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. మోతీనగర్‌కు చెందిన మహమ్మద్ రియాజ్, ప్రతాప్ కుమార్ బోయపల్లి రైల్వేగేట్ వద్ద గంజాయి విక్రయిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి నుంచి 210గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని, విచారించగా హైదరాబాద్‌లోని ధూల్‌పేట ప్రాంతం నుంచి తెచ్చి ఇక్కడ 5గ్రాముల చొప్పున ఒక ప్యాకెట్‌ను తయారుచేసి పెయింట్ వర్కర్లకు, ఆటోడ్రైవర్లకు, కళాశాల విద్యార్థులకు రెండు నెలలుగా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. వీరి ద్వారా గంజాయి విక్రయదారుల సమాచారం కూడా సేకరించామని, వారిని కూడా పట్టుకుంటామని సీఐ తెలిపారు. గంజాయి విక్రయించిన వారిపై, తాగే వారిపై ఎలాంటి అనుమానం వచ్చినా పెల్ నెంబర్ 8712 658872 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై సుధాకర్ రెడ్డి, సిబ్బంది కళానందం, వేణు, బాబ్జీష్ కుమార్ రెడ్డి, అంజి పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 26 : కౌకుంట్ల మండలం దాసర్‌పల్లికి చెందిన గోపాల్‌రెడ్డి కిరాణ దుకాణంలో అక్రమంగా మద్యాన్ని నిల్వచేసి విక్రయిస్